
మహాశక్తి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మంకమ్మతోటలోని రమాసత్యనారాయణస్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

● ఘనంగా చిన్న బతుకమ్మ

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 2: జిల్లా వ్యాప్తంగా చిన్న బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే పూల సేకరణ, వైవిధ్య భరిత బతుకమ్మల తయారీలో నిమగ్నమైన యువతులు, స్త్రీలు వివిధ పూలతో బతుకమ్మలను ముస్తాబు చేసి గౌరమ్మను నిలిపి పూజలు జరిపారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయాలు, వీధులు, చావడీల మధ్య బతుకమ్మలను నిలిపి ఆటాపాటలతో సందడి చేశారు. రాత్రి సమీప, కృత్రిమ జలాశయాల్లో, చెట్లలో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినాలు పంచుకున్నారు. ప్రకాశంగంజ్‌లో వ్యాపారుల సతీమణులు, పిల్లలు హాజరై బతుకమ్మ ఆడారు. రాంనగర్ రమాసహిత సత్యనారాయణస్వామి, అభయాంజనేయస్వామి ఆలయం ముందు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ నేతృత్వంలో ఏర్పాట్లు చేయగా మహిళలు బతుకమ్మ ఆడారు. డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్రాపూర్ కాలనీలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. వావిలాలపల్లి ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థినులు రెట్టించిన ఉత్సాహంతో బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారు. వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి-డాక్టర్ వనజారెడ్డి దంపతులు పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మేలు జరుగాలని ఆకాంక్షించారు. ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాల ఏసీ క్యాంపస్‌లో జరిగిన వేడుకల్లో విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంతరెడ్డి పాల్గొన్నారు. చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్-అపర్ణ దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గోకుల్‌నగర్ చౌరస్తాలో స్థానికులు బతుకమ్మ ఆడారు. సీతారాంపూర్‌లోని ఐవీఐ పాఠశాలలో వేడుకల్లో చైర్మన్ పసుల నరేశ్, డైరెక్టర్ పసుల జయశ్రీ, కో చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.వావిలాలపల్లిలోని సేయింట్ పాల్స్ పాఠశాలలో చైర్మన్ రాజ్‌కుమార్, కరస్పాండెంట్ లీనా ప్రియదర్శిని పాల్గొన్నారు.


బతుకమ్మతో కేంద్ర మంత్రి బండి సంజయ్ దంపతులు


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ట్రినిటి విద్యాసంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


మంకమ్మతోటలో బతుకమ్మలతో చిన్నారులు


అల్ఫోర్స్ జెన్‌నెక్స్ట్ గ్రౌండ్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు


మహిళలతో కలసి బతుకమ్మ ఆడుతున్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి


ప్రకాశం గంజ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మ ఆడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి అపర్ణ

కార్మికులందరికి కంటి పరీక్షలు నిర్వహించాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 2: కార్మికులందరికి కంటి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ రూమును పరిశీలించారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, ఇన్‌చార్జి ఆర్ఎంవో డాక్టర్ నవీనను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించుకున్న కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటి, పంచాయతి పారిశుద్య కార్మికులందరికి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కంటి చూపు మెరుగయ్యేందుకు కాటారాక్ట్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కార్మికులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పారిశుద్య కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశిం చారు. ఇప్పటికే 600 మంది కార్మికు లకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని, 20 మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయనున్నట్లు డీఎం హెచ్‌వో తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్‌కుమార్, ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరా రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, ఆప్తమాలజిస్టు డాక్టర్ నళినీ జయంతి, డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి


గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్


గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

భగత్‌నగర్, అక్టోబరు 2: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని మహాశక్తి అమ్మవారి ఆలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి మహాత్ముడి జీవి తమే ఒక సందేశమన్నారు. మాజీ ప్రధాన మం త్రి, భారతరత్న లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతిని పురస్కరించుకుని నివాళుల ర్పిం చారు.నంతరం ఖాదీ మహోత్సవ్‌ను పురస్కరిం చుకుని ఏర్పాటుచేసిన ఖాదీస్టాల్‌లో ఖాదీ బట్టలను కొనుగోలు చేశారు.

● గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

కరీంనగర్ టౌన్: మహాత్మా గాంధీ ఆశ యాలు అందరికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆయన గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమ సేవలను స్మరించుకున్నారు. మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయా లకు అనుగుణంగా నేటి యువతరం, భావితరం నడవా లని పిలుపునిచ్చారు.

● మహాత్ముడు చూపిన బాటలో నడవాలి

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం గాంధీ జయం తిని పురస్క రించుకుని కలెక్టరేట్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, డీఆర్వో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఖైదీలు పరివర్తన చెందాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా జడ్జి, కలెక్టర్, సీపీ

కరీంనగర్ క్రైం, అక్టోబరు 2: జైలులో ఖైదీలు క్రమశిక్షణతో మెదిలి పరివర్తన చెందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలులో బుధవారం ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధానన్యాయమూర్తి బి ప్రతిమ మాట్లాడుతూ పేద ఖైదీలకు ప్రభుత్వం ద్వారా న్యాయసహాయాన్ని అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శిక్షపడిన వ్యక్తిని జైలులో పరివర్తనచెందే వ్యక్తిగా తీర్చిదిద్దుతామని, జైలు నుంచి విడుదల అయిన తరువాత బయట సమాజం అతన్ని ఆదరించాలన్నారు. సీపీ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అక్టోబరు 2న ఖైదీల సంక్షేమదినంగా జరుపుకుంటున్నామన్నారు. నేరం చేసేందుకు 100 కారణాలు ఉంటాయని, కాని నేరం చేసినవారు మారేందుకు ఒక్క కారణం చాలన్నారు. ఎప్పటికప్పుడు ఖైదీల సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్‌కుమార్, డీఎల్ఎస్ వెంకటేష్, ఆర్డీవో మహేశ్వర్, జైలు సూపరింటెండెంట్ కె శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె వెంకటేశ్, జైలర్లు పి శ్రీనివాస్, బి రమేష్, పర్శరామ్, డిప్యూటీ జైలర్ ఎ శ్రీనివాస్‌రెడ్డి, బి సుధాకర్‌రెడ్డి, ఎల్ రమేష్‌నాయక్, ఎన్ సంగీత, వైద్యాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం


పారిశుధ్య కార్మికులతో మేయర్ సునీల్‌రావు, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 2: పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవ- స్వచ్ఛభారత్ దివస్‌ను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులను సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ కార్మికులు 365 రోజులు 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని, వారి కష్టం వల్లనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. వారి సేవలకు గుర్తింపు ఉంటుందన్నారు. నగరంలోని 84 వేల ఇళ్లు, ఐదు లక్షల జనాభాకు 1,015 మంది పారిశుధ్య కార్మికులు తమ సేవలు అందిస్తున్నారన్నారు. కార్మికుల కృషి ఫలితంగా నగరపాలక సంస్థకు నాలుగు కోట్ల నగదు పురస్కారం, అవార్డులు వచ్చాయని తెలిపారు. దేశం స్వచ్ఛతగా ఉండాలని గాంధీజీ కలలు సాకారం చేసే దిశగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల కృషి ఫలితంగానే నగరం పరిశుభ్రంగా ఉందని, ఫ్రంట్ వారియర్లుగా వారి సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, కార్పొరేటర్లు గందె మాధవిమహేశ్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, రాపర్తి విజయ, వాల రమణారావు, జంగిలి ఐలేందర్‌యాదవ్, నాంపల్లి శ్రీనివాస్, కచ్చు రవి పాల్గొన్నారు.

రేపు కరీంనగర్‌కు సీడీఎంఏ రాక

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 2: కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) గౌతమ్ శుక్రవారం కరీంనగర్‌కు వస్తున్నట్లు తెలిసింది. గతనెలలోనే ఆయన కరీంనగర్‌కు రావలసి ఉండగా వివిధ కారణాల వల్ల ఆయన పర్యటన రద్దయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మున్సిపల్ మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఎవరికి ఇవ్వకుండా సీఎం రేవంత్‌రెడ్డి తనవద్దే ఉంచుకున్నారు. ఈ నేపథ్యంలో సీడీఎంఏ అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు వెళ్లి అక్కడి అధికారులతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్‌కు సీడీఎంఏ వస్తున్నారని, అధికారులు ఆయన రాక సందర్భంగా రికార్డులతోపాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం.

ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

వీణవంక, అక్టోబరు 2 : మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన బొల్లం దేవేందర్‌రెడ్డి (30) ఎక్సైజ్ కానిస్టేబుల్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దేవేందర్‌రెడ్డి నాలుగు సంవత్సరాలుగా హుజూరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం వచ్చినా పెళ్లి కావడం లేదని మానసికంగా కుంగిపోయి జీవితంపై విరక్తిచెంది మంగళవారం గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దేవేందర్‌రెడ్డి తండ్రి సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

సెమీ ఫైనల్‌కు చేరిన ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు



సెమీ ఫైనల్‌కు చేరిన ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు

కరీంనగర్, అక్టోబరు 2 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు సెమీఫైనల్‌కు చేరింది. బుధవారం జిల్లా జట్టు రెండవ రౌండ్‌లో నిజామాబాద్‌తో తలపడి అద్భుత విజయం సాధించి సెమీ ఫైనల్‌కు ప్రవేశించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఉమ్మడి జిల్లా జట్టు 50 ఓవర్లలో 193 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు 30 ఓవర్లలో 74 పరుగులకే ఆల్ ఔట్ అయి ఓటమి పాలైంది. ఉమ్మడి జిల్లా జట్టు నుంచి హర్షిత్ 5 వికెట్లు, సయ్యద్ ఆక్వారమ్ 3 వికెట్లు, విగ్నేష్ 55 పరుగులు, ఆఫ్రిది 36 పరుగులు చేశారు. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా హర్షద్ ఎంపికయ్యాడని జిల్లా జట్టు మేనేజర్, జిల్లా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు పి మనోహర్‌రావు తెలిపారు. ఈ జట్టును జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగమ్‌రావు, ఎన్ మురళీధర్‌రావు, సిహెచ్ అజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, శ్రవణ్‌కుమార్ అభినందించారు.

కోరుట్ల మున్సిపల్‌కు.. స్వచ్ఛ భారత్ దివస్ పురస్కారం

● ఢిల్లీలో అందుకున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్

కోరుట్ల, అక్టోబరు 2: స్వచ్ఛ భారత్ దివస్ పురస్కారానికి కోరుట్ల మున్సిపల్ ఎంపికైంది. కాగా బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్, కమిషనర్ తిరుపతి, డీఎంఏ గౌతమ్ సారథ్యంలో పురస్కారాన్ని అందుకున్నారు. స్వచ్ఛభారత్ దివస్ పురస్కరించుకొని స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమై పది సంవత్సరాలు గడిచిన సందర్భంగా పుస్కారాలను అందజేశారు. రాష్ట్రంలో నాలుగు మున్సిపాలిటీలు ఎంపిక కాగా దానిలో కోరుట్ల మున్సిపల్ ఉంది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమిషనర్ అందుకున్నారు. సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ స్వచ్ఛతా హీ సేవా పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. దీనికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, అక్టోబర్ 2 : ఆరేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక శివకిరణ్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పోషణ్ మహా-24 ముగింపు కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయస్సు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలు తయారవుతారన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలన్న లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్‌మహా-24 కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో గర్భిణులు, మహిళలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీలు ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఐసీడీఎస్‌లో జిల్లాల్లో టీచర్, హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పౌష్టికాహారలో నాణ్యతలో ఎక్కడ లోపం లేకుండా అందరికి పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీలకు ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు.

లోపం ఉన్న పిల్లలను గుర్తించి నివారణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలు పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. కరదీపిక, ప్రదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన చేయాలన్నారు. పోషక లోపాలు, శుభ్రతపై పిల్లలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాలామృతం తప్పనిసరిగా అందించాలన్నారు. విలోచవరం సెంటర్ శిలాఫలకాన్ని, స్వచ్ఛతా హీసేవ పోస్టర్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరా భ్యాసం, సీమంతాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమానాయక్, డీడబ్ల్యూవో రౌఫ్ ఖాన్‌లు పాల్గొన్నారు.



సీమంతాల కానుకలు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మహిళతో పరిచయం పెంచుకుని బంగారం చోరీ

● ఇద్దరు నిందితుల అరెస్టు
● 187 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ

కరీంనగర్ క్రైం, అక్టోబరు : ఓ మహిళా కిలాడి కరీంనగర్ ప్రగతినగర్‌కు చెందిన మహిళతో చనువుగా ఉంటూ కొంతకాలంగా పరిచయం పెంచుకుని నమ్మించింది. బాధితురాలి ఇంటికి తరచుగా వస్తూ ఆమె కదలికలను గమనించింది. బంగారు ఆభరణాలు భద్రపరిచిన చోటును పసిగట్టి బాధిత మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో బంగారు ఆభరణాలను దోచుకెళ్లింది. కరీంనగర్ ప్రగతినగర్‌లో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను బుధవారం కరీంనగర్ రెండో ఠాణా, సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 187 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ టౌన్ ఏసీపీ జి నరేందర్, సీసీఎస్ ఏసీపీ కాశయ్యలు విలేకరులకు వివరాలు వెల్లడించారు. ప్రగతినగర్‌లో అద్దెకు నివాసం ఉంటున్న పిట్టల లహరి సెప్టెంబరు 24న ఉదయం 11:30 గంటలకు ఇంటికి తాళం వేసి ఇంటి యజమానురాలితో కలిసి షాపింగ్‌కు వెళ్లింది. తిరిగి 2:30 గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటిలోని వెనుక వైపు తలుపు తెరచి ఉంది. అనుమానంతో కప్ బోర్డులో చూడగా తన బంగారు ఆభరణాలు కనిపించలేదు. దొంగతనం జరిగినట్లుగా తెలుసుకున్న బాధితురాలు లహరి వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి తెలిపింది. కరీంనగర్ టౌన్ ఏసీపీ, రెండో ఠాణా సీఐ విజయ్‌కుమార్‌లు హుటాహుటిన దొంగతనం జరిగిన చోటుకు వెళ్లి విచారణ జరిపారు. అయితే నిందితురాలు త్రిపురాని లహరి అలియాస్ శిరీష ప్రగతినగర్‌లోనే నివాసం ఉంటూ బాధితురాలు పిట్టల లహరికి పరిచయం అయింది. ఈ పరిచయంతో తరచుగా ఇంటికి వస్తూ వెళ్లేది. ఇదే క్రమంలో దొంగతనం జరిగిన ముందు రోజు కూడా నిందితురాలు బాధితురాలి ఇంటికివచ్చి చాలాసేపు గడిపింది. మాటల్లో షాపింగ్‌కు వెళ్తున్నట్లు తెలుసుకుని ఎవరికీ తెలియకుండా ఇంటి వెనుక వైపున డోర్‌కు గొళ్లెం తీసి పెట్టింది. పథకం ప్రకారం మరుసటిరోజు పిట్టల లహరి షాపింగ్‌కు వెళ్లినట్లు నిర్ధారించుకున్న తరువాత నిందితురాలు, తన బంధువు మంచిర్యాలకు చెందిన చిలుకాని రాజశేఖర్‌ను వెంట తీసుకుని వెళ్లి అతన్ని ఇంటి బయట కాపలా ఉంచి లోపలికి వెళ్ళి బంగారు ఆభరణాలు దొంగిలించింది. పోలీసులు విచారణలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం ఇద్దరు నిందితులు ముకరంపురలో బంగారు ఆభరణాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ఈ విలేకరుల సమావేశంలో రెండో ఠాణా ఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌పాల్‌సింగ్, కానిస్టేబుల్ అనిల్, మహిళా కానిస్టేబుల్ అనిత పాల్గొన్నారు.



నిందితులను అరెస్టు చూపుతున్న టౌన్ ఏసీపీ నరేందర్

బతుకమ్మ, దసరా పండుగలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

భగత్‌నగర్, అక్టోబరు 2: బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 810 బస్సులు, కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు 850బస్సులు నడిపి స్తున్నామన్నారు. ఈనెల 10న బతుకమ్మ, 12న దసరా పండుగలను పుర్కరించుకుని జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 1వ తేదీ నుంచి 11వతేదీ వరకు, కరీం నగర్ నుంచి జేబీఎస్‌కు 12వ తేదీ నుంచి 21వరకు ప్రత్యే క బస్సులు నడిపిస్తున్నామన్నారు.

● జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 1వ తేదీన 130 బస్సులు, 2న 50, 3వ తేదీన 20, 4న 20, 5వ తేదీన 130, 6వ తేదీన 70, 11వ తేదీన 40బస్సులు కలుపు కుని 810 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు 12వ తేదీన 30 బస్సు లు, 13న 180 బస్సులు, 14న 180 బస్సులు, 15న 110 బస్సులు, 16న 50, 17న 40, 18న 30, 19న 30, 20న 100 బస్సులు 21న 100 బస్సులు మొత్తం 850 బస్సులు నడిపిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంద న్నారు. ప్రయాణికులు ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సందర్శించి టికెట్లు రిజర్వు చేసుకోవాలన్నారు.

వివాహిత ఆత్మహత్య సంఘటనలో ఐదుగురిపై కేసు

జగిత్యాల క్రైం, అక్టోబరు 2 : జిల్లా కేంద్రంలోని ఎలుక బావి వాడకు చెందిన రాపెల్లి సౌమ్య(26) అనే వివాహిత ఆత్మహత్య కేసులో ఐదుగురిపై బుధ వారం కేసు నమోదు అయింది. సౌమ్య మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, అదనపు వరకట్నం వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతురాలి తల్లిదండ్రులు పోలీ సులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతికి కారణమైన భర్త రాజేష్ పాటు అతని తల్లిదండ్రులు వరలక్ష్మి- సుదర్శన్, సోదరి-బావ రోజ-శేఖర్‌లపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వివాహిత ఆత్మహత్యకు ముందు తనకు జరిగిన అన్యాయాన్ని డైరీలో రాసి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిసింది. డైరీని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేపడుతున్నట్టు సమాచారం.

చింతకుంటలో యువకుడి అదృశ్యం

కథలాపూర్, అక్టోబరు 2 : మండలంలోని చింతకుంటకు చెందిన దండి మల్లేశ్ (30) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. మల్లేశ్ మంగళవారం సాయంత్రం ఓ శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. రాత్రి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో కలవరపడ్డారు. బుధవారం ఉదయం కథలాపూర్-దుంపెట గ్రామాల మధ్య ఉన్న వరద కాలువ వంతెన వద్ద బైక్ కనిపించడంతో పలువురు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై నవీన్ పరిశీలించగా నంబర్ ప్లేట్ ఒక చోట పడి ఉండగా బైక్ వరద కాలువ ఒడ్డుకు పడి కనిపించింది. అయితే మల్లేశం ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. హత్య కోణంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, కోరుట్ల సీఐ, ఎస్సైలు విచారణ జరుపుతున్నట్టు సమాచారం. మల్లేశ్‌ను హత్య చేసి వరదకాలువలో పడేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా బాక్సింగ్ పోటీలకు స్పందన



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 2 : కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా బాక్సింగ్ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రదేశాల నుంచి 125మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. అనంతరం పోటీలను నిర్వహించి ఈనెల 5,6 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి పోటీలకు ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల జిల్లాల బాక్సింగ్ సంఘాల ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ సంపత్‌కుమార్, జి శ్రీనివాస్, డీవైఎస్‌వో శ్రీనివాస్, టీజీవో నాయకులు మడిపెల్లి కాళీచరణ్, టీఎన్‌జీవో నాయకులు హర్మిందర్‌సింగ్, బాక్సింగ్ సంఘం ప్రతినిధులు జి సత్యనారాయణ, జి మురళి, గోల్కొండ శ్రీరామ్, ప్రదీప్, కోచ్ వికాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


● రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

జూనియర్ విభాగంలో ఎస్ అబ్దుల్ రహీం, శ్రీలక్ష్మినర్సింహ, షేక్ ఇబ్రహీం, ఎండి అమన్ పాష, తనీష్‌రాజ్, కె రామ్‌చరణ్, పి సాకేత్, పి సుకుమార్, జాయిద్‌ఎర్త్, మనిహాస్‌గోరే, ఆకుల మణిచరణ్ ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో సాదిక్, జె శివశంకర్, రాఘవ్, ఆద్విత్, శివ, పి అనుమల్‌రెడ్డి, రూపక్, పి శివకుమార్, కె రేవంత్, సి వరుణ్, ఎం వర్షిత్, జి సాయిమణి, బి అభిక్షిత్, కె తేజస్విని, ఎస్ స్వరాశి, టి మనశ్రీ, హంసిక, సిమ్రితరెడ్డి, ఎం నిధి, ఎం నక్షత్ర ఎంపికయ్యారు.

ఎస్సారెస్పీకి 17,860 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు 17,860 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, సాగునీటి కాలువలు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 17,860 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. వరద కాలువకు 12,000 క్యూసె క్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా దిగువకు 4,000 క్యూసె క్కులు, లక్ష్మీ కాలువకు 150 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసెక్కులు, గుత్పా ఎత్తిపోతల పథకానికి 270 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 709 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది.

కాలం చెల్లిన బస్సులతో ఇబ్బందులు



హుజూరాబాద్ బస్టాండ్‌లో బస్సును తోస్తున్న ప్రయాణికులు

హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన బస్సులు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం హుజూరాబాద్ బస్టాండ్‌లో జమ్మికుంటకు వెళ్లే మినీ బస్సు స్టార్ట్ కాలేదు. దీంతో ప్రయాణికులు బస్సును తోశారు. కొద్ది దూరం తోసిన తర్వాత బస్సు స్టార్ట్ అయ్యింది. కొన్ని రోజులుగా హుజూరాబాద్ డిపోలో బస్సులు తరుచూ రిపేరు వస్తుండడంతో మధ్యలోనే ప్రయాణికులను దించేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- హుజూరాబాద్

క్రైం కార్నర్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు 2: మండలంలోని ఆరేపల్లి శివారులో ఎస్సారెస్పీ కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ విషయంపై చుట్టుపక్కల రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శవం ఎక్కడ నుంచి కొట్టకువచ్చిందనే విషయంపై స్థానిక పోలీసులు ఆరాతీస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ఆత్మహత్య

ఓదెల, అక్టోబరు 2 : మండల కేంద్రానికి చెందిన ముద్దసాని సమ్మయ్య(45) పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. పొత్కపల్లి పోలీసులకు మృతుని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. వివాహం అయినప్పటి నుంచి సంతానం కలగడం లేదని సమ్మయ్య తాగుడుకు బానిసయ్యాడు. నాలుగు రోజుల క్రితం ఇంటిలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. కాగా, సమ్మయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు బీష్మచారి, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, గొర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 2: ఇల్లంతకుంట ప్రభుత్వ కళాశాల బైక్‌లపై ర్యాష్ డ్రైవ్ చేస్తూ విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను షీటీమ్ పట్టుకున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పక్కా సమాచారం మేరకు షీటీమ్ సభ్యులు మఫ్టీలో కళాశాల వద్ద నిఘా పెట్టినట్లు, ఇద్దరు పోకిరీలను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలను, విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్ సిబ్బంది మఫ్టీలో నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థినులను వేధించిన 37 మంది పోకిరీలపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మరో 42 పెట్టీ కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా షీటీమ్ నంబరు 8712656425కు లేదా 100కు డయల్ చేయాలని సూచించారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 2 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అవినాష్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యో గి బుధవారం హైదరాబాద్‌లో పురుగుల మందు తా గి ఆత్మహత్యకు యత్నించాడు. గ్రామంలోని రమ్య- రవి దంపతుల చిన్న కొడుకు అవినాష్ హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఆత్మహత్యయత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

ఇసుక లారీ, ట్రాక్టర్ సీజ్

తంగళ్లపల్లి, అక్టోబరు 2 : తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులో అనుమతి లేని ఇసుక లారీ, ట్రాక్టర్‌ను బుధవారం సీజ్ చేసినట్లు, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పద్మనగర్ శివారులో లారీలో నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో నింపుతుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్, లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న శివరాత్రి రాజు, కొంపల్లి బాలకిషన్, కంచర్ల బాలరాజును రిమాండ్‌కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

లక్కీడ్రా నిర్వాహకులపై కేసు

వేములవాడ, అక్టోబర్ 2 : దసరా పండగ సందర్భంగా వంద కొట్టు.. మేకను పట్టు.. అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న లక్కీ డ్రా నిర్వాహకులపై కేసు నమోదు చేశామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. పండగ సందర్భంగా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నగదు దండుకొని డ్రాలు నిర్వహిస్తామని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. చీటీలు, ప్రైజ్ మనీ పేరుతో మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా వందకొట్టు మేకను పట్టు అంటూ లక్కీ డ్రా పేరిట ప్రచారం చేసుకుంటున్న నిర్వాహకులు శ్రీకాంత్, ప్రశాంత్, మహేందర్, వెంకటేశ్, స్వామిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

కొడిమ్యాల, అక్టోబరు 2 : మండల కేంద్రానికి చెందిన పురుషోత్తం శ్రీనివాస్ అనే గీతాకార్మికుడు బుధవారం సాయంత్రం ఈత చెట్టుపై నుంచి పడి చేతికి, కాలుకు, నడుముకు గాయాల పాలైనట్లు తోటి గీతా కార్మికులు తెలిపారు. గ్రామ శివారులోని ఈత చెట్ల వద్దకు కల్లు గీయటానికి వెళ్లి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కిందపడినట్లు తెలిపారు. గాయపడిన శ్రీనివాస్‌ను జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన సోదరుడు పురుషోత్తం పర్షరాములు తెలిపాడు.

గ్రామ పంచాయతీ కార్మికుడికి విద్యుదాఘాతంతో గాయాలు



గాయపడిన జీపీ కార్మికుడు గుండేటి రాజు

వీణవంక, అక్టోబరు 2: మండలంలోని మామిడాలపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు గుండేటి రాజు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామంలో విద్యుత్ బల్బులు అమరుస్తుండగా విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన రాజు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్థులు రాజును చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

'డీజే సౌండ్స్ నిషేధించాలి'

కరీంనగర్ క్రైం, అక్టోబరు 2: శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న డీజే సౌండ్స్, కాకర్స్‌ను కరీంనగర్ కమిషనరేట్‌లో నిషేధించాలని ఎన్‌జీఓల ఫోరం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది జి కొమురయ్య పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీపీకి వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులలో డీజే సౌండ్స్, కాకర్స్ వినియోగంతో అధిక శబ్దంవెలువడి పిల్లలు, వృద్ధులకు వినికిడి శక్తి లోపించడంతోపాటు అధిక శబ్దం కారణంగా శారీక, మానసిక అనారోగ్యంకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో డీజే సౌండ్స్, కాకర్స్ ఇతర అధిక శబ్దాలను చేసే పరికరాలను నిషేధిస్తూ పోలీస్‌కమిషనర్ ఆదేశాలు జారీ చేయాలని కొమురయ్య విజ్ఞప్తి చేశారు.

యజ్ఞవరాహక్షేత్రంలో లక్ష్మీ అమ్మవారికి అభిషేకం

కరీంనగర్ కల్చరల్ అక్టోబరు 2: స్థానిక యజ్ఞవరాహక్షేత్రంలో ఉత్తరఫల్గుణి నక్షత్రం సందర్భంగా బుధవారం మహాలక్ష్మీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్వవైదికసంస్థానంట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాదశర్మ, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గా భవాని ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 2: కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని శ్రీ దుర్గా భవాని ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అమ్మవారికి మహాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాభవానీ అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కరీంనగర్ టౌన్, అక్టోబరు 2: కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని 192 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బుధవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి 192 మందికి 48 లక్షల 88వేల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కరీంనగర్ రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వింజే మాజీ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, కార్పొరేటర్లు జంగిలి ఐలేందర్‌యాదవ్, బోనాల శ్రీకాంత్, జంగిలి సాగర్, ఎడ్ల సరిత అశోక్, గందె మాధవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీవో

కరీంనగర్ రూరల్, అక్టోబరు2: కరీంనగర్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం గ్రామ అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభలు నిర్వహించారు. అలాగే గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై గ్రామ సభల్లో చర్చించారు. వంద రోజుల పని దినాల, ఉపాధి హామీ పనుల ఆమోదంపై గ్రామ సభలు నిర్వహించారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాల్లో బాగంగా అన్ని గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాపాయి మిత్రలో సపాయిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో నల్లగుంటపల్లి, దుర్శేడ్ గ్రామ సభలకు ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, మొగ్దుంపూర్, చామనపల్లి గ్రామ సభలకు యంఎఓ బి.సత్యం హాజరు కాగా తాహెర్ కొండాపూర్, బహదూర్‌ఖాన్‌పేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ వినయ్, ఫకీర్ పేట, నల్లగుంట పల్లి గ్రామంలో ఇరిగేషన్ ఏఈ నలినికాంత్ హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

గతించిన పెద్దలకు నివాళి

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 2: మహాలయా అమావాస్య సందర్భంగా బుధవారం అన్ని వర్గాల ప్రజలు తమ కుటుంబంలో గతించిన తల్లిదండ్రులు, పెద్దలు, కుటుంబ సభ్యుల పేరు మీదుగా ఘనంగా బియ్యాలు ఇచ్చుకున్నారు. పితృతర్పణాలు నిర్వహించారు. గ్రామాల్లో పురోహితులను, నగరంలో బ్రాహ్మణులను ఇళ్లకు ఆహ్వానించి బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయలు వగైరా సమర్పిస్తే మరి కొందరు ఆలయాలకు, బ్రాహ్మణుల ఇళ్లకు వెళ్ళి బియ్యాలు సమర్పించారు. సంకల్పం చెప్పించుకొని యథాశక్తి వస్తువులు, కూరగాయలు, దక్షిణ సమర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. గతించిన వారిని స్మరించుకొని వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వారికి ఇష్టమైన పదార్థాలను నైవేద్యంగా పెట్టి పెద్దల స్మృతిలో గడిపారు. ఆలయాల్లో, గృహాల్లో అర్చకులు, పురోహితులు ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బియ్యాలు స్వీకరించారు. కొన్ని కుటుంబాల వారు నదీ స్నానాలకు వెళ్ళి అర్ఘ్యాలు, పితృతర్పణాలు, శ్రాద్ధాలు జరిపారు.

బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిగురుమామిడి, అక్టోబరు 2: హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఈ నెల 7న నిర్వహించే బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటి కన్వీనర్ మేకల వీరన్నయాదవ్ కోరారు. మండలంలోని సుందరగిరిలో బహుజన బతుకమ్మ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన బతుకమ్మ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు విమలక్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హాజరవుతారని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, బత్తుల రవీందర్, ఎలగందుల లక్ష్మణ్, బాకం సంపత్, జీల సంపత్, దండె లక్ష్మి, కోడూరి శ్రీదేవి, మెతుకు కొమురయ్య, అనగోని రమేష్, వంతడ్పుల రాజు, భిక్షపతి, తూలాయిల సుధాకర్, ఎనగందుల శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి ఎల్‌ఈడీ బల్బుల అందజేత

సైదాపూర్, అక్టోబరు 2: మండలంలోని ఆకునూర్ గ్రామ పంచాయతీకి బీజేపీ కార్యకర్తలు 75 ఎల్ఈడీ బల్బులు బుధవారం అందజేశారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఆకునూర్ గ్రామంలోని బూత్ నంబర్ 188లో పోలైన ఓట్లలో 50శాతం ఓట్లు బీజేపీకి వచ్చాయి. దీంతో ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విధంగా బూత్ కార్యకర్తలకు 10 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ మొత్తంతో బీజేపీ కార్యకర్తలు ఎల్ఈడీ బల్బులు కొనుగోలు చేసి వీధి దీపాలకు అమర్చాలని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీజేపీ నాయకులు ఉప్పలయ్య, మధు, అశోక్ రెడ్డి, నాగిరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు నిధులు కేటాయించాలి



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లందకుంట, అక్టోబరు 2: మండల కేంద్రం నుంచి ధర్మారం దుబ్బ మల్లన్న ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బుధవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇల్లందకుంట నుంచి ధర్మారం గ్రామానికి నిత్యం విద్యార్థులు, భక్తులు ప్రయాణం చేస్తుంటారన్నారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి







ఎస్‌యూ ఫార్మసీ కాలేజీలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీశైలం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిశోర్, కోతిరాంపూర్‌లో నివాళులర్పిస్తున్న సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, హుజూరాబాద్‌లో నివాళి

కరీంనగర్ టౌన్, అక్టోబరు 2: జిల్లావ్యాప్తంగా బుధవారం మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీ సెంటనరీ మ్యూజియంలో గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మ్యూజియం ఏడీ ఎన్.సాగర్, గాంధీ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునందన్‌రావు, పొట్టిశ్రీరాములు ఫౌండేషన్ చైర్మన్ ఉప్పుల రామేశం, గాంధీక్లబ్ ప్రతినిధులు గజవాడ ఆంజనేయులు, ఆడెపు కమలాకర్, తాడ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నగునూరి రాజేందర్ ఆధ్వర్యంలో కార్ఖానగడ్డలోని గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం 200 మందికి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కన్నకృష్ణ, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేశ్ పాల్గొన్నారు.

●స్థానిక గాంధీజీ విగ్రహానికి బీజేపీ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పొల్సాని సుగుణాకర్‌రావు ఘనంగా నివాళులర్పించారు.

●మానేరు విద్యాసంస్థల్లో గాంధీజీ చిత్రపటానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి నివాళులర్పించారు.

●భారత్ టాకీస్ జెండా చౌరస్తాలో టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కల్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

●హౌసింగ్‌బోర్డుకాలనీ శివాలయం కూడలిలో కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాశ్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

●నగరంలోని అల్ఫోర్స్ కేంద్ర కార్యాలయంలో గాంధీజీ, శాస్త్రీజీ చిత్రపటాలకు అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.

●కరీంనగర్ కల్చరల్: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సీవి కుమార్, శంకరయ్య, బసవేశ్వర్, రవీందర్, రమణయ్య, సత్యనారాయణ రాజు, వేణు, ఎండి ఖాలిద్, ప్రవీణ్, మధుశ్రీ, అరుణ్, డి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

●నగర శివారులోని వాసవి వృద్ధాశ్రమంలో అధ్యక్షుడు చిట్టుమల్ల కొండయ్య గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ప్రపంచ వయో వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా వృద్ధాశ్రమ వాసులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ తోట లక్ష్మణరావు, శాశ్వత సలహాదారులు గంజి స్వరాజ్‌బాబు, పెద్ది లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సామ నారాయణ పాల్గొన్నారు. అనంతరం రాంపూర్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళర్పించారు.

●సుభాష్‌నగర్: డీఎంహెచ్‌వో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఐవో సాజిద, ఏఓ ఖాదర్, డీపీవో స్వామి పాల్గొన్నారు.

●హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్ కోశాధికారి తొడుపునూరి తిరుపతి, లక్ష్మణ్‌బాబు పాల్గొన్నారు.

●కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలంలో నిర్వహించిన వేర్వేరు కార్యక్రమాల్లో యంపీఓ జగన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.సత్యం, స్పెషల్ ఆఫీసర్లు వినయ్, నలినికాంత్ పాల్గొన్నారు.

●కరీంనగర్ అర్బన్: జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మైనార్టీ అధ్యక్షులు ఎండీ తాజ్‌లు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

●కోతిరాంపూర్‌లోని గాంధీజీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లిమోహన్, ఎండీ తాజ్, చర్ల పద్మ నివాళులర్పించారు.

●కమిషనరేట్ కేంద్రంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏసీపీ విజయ్‌కుమార్, సీఐలు సంతోష్‌కుమార్, ఆర్ఐ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

●భగత్‌నగర్: కరీంనగర్ బస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్‌భూపతిరెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎంచంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

●గణేశ్‌నగర్: శాతవాహన విశ్వవిద్యాలయం యల్ యం డి క్యాంపస్ లో గల ఫార్మసీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం బుధవారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటం లో అహింసను ఆయుధంగా చేసుకుని గాంధీ పోరాడిన తీరు ప్రపంచానికి ఆదర్శమని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత, రాబోయే తరాలు గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడచుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. శ్రీశైలం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిషోర్, జి యల్ అర్చన, తిరుమల్, సిబ్బంది పాల్గొన్నారు.

●హుజూరాబాద్/ శంకరపట్నం/ వీణవంక/జమ్మికుంట/జమ్మికుంట రూరల్/ సైదాపూర్/ఇల్లందకుంట/మానకొండూర్/గంగాధర/ రామడుగు/చొప్పదండి: హుజూరాబాద్ డివిజన్‌లో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేసీ క్యాంపుతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సబ్ జైలులో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి అలేఖ్య మాట్లాడుతూ ఖైదీలు సన్మార్గంలో నడవాలన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య, జైలర్ దేవేందర్, టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ పాల్గొన్నారు. శంకరపట్నం, సైదాపూర్, ఇల్లందకుంట, గంగాధర, రామడుగు మండలాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీణవంక మండలంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి, కమిషనర్ ఎండీ ఆయాజ్‌లు మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ నేత మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. జమ్మికుంట మండలం వావిలాల ఖాదీ గ్రామీణ ఉద్యోగ్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ హాజరై రాట్నం మీద నూలు వడికారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం తిరుపతి పాల్గొన్నారు. చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగిన ఎంపీడీవో

చిగురుమామిడి: మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్ గ్రామపంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. వారికి కృతజ్ఞత తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.







చొప్పదండి, జమ్మికుంటలో నివాళులర్పిస్తున్న నాయకులు, చిగురుమామిడిలో పారిశుధ్య కార్మికుడి కాళ్లు కడుగుతున్న ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

తిమ్మాపూర్, అక్టోబరు 2: రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని బుధవారం పరామర్శించారు. పురుషోత్తంరెడ్డి చిత్ర పటానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు.

శంకరపట్నంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

శంకరపట్నం, అక్టోబరు 2: మండల కేంద్రంలోనేఐ జడ్పీహెచ్ఎస్‌లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. గాజుల రమాదేవి-శ్రీనివాస్ దంపతుల కుమారుడు గాజుల నందన్ (చోటు) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మానకొండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎంఈవో, మాజీ ఎంపీటీసీ గుర్రం రామస్వామి, హెచ్ఎం సుభాష్, పాఠశాల శాశ్వత కమిటీ సభ్యుడు ఓంకారం, మాజీ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఊరూ.. వాడా.. పూల జాతర

● ఘనంగా చిన్న బతుకమ్మ





హుజూరాబాద్‌లో, జమ్మికుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుజూరాబాద్, అక్టోబరు 2: బతుకమ్మ సంబరాలు బుధవారం హుజూరాబాద్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శివాలయం, రామాలయం, విద్యానగర్, డీసీఎంఎస్ కాంప్లెక్స్‌తో పాటు బోర్నపల్లి, ఇప్పల్‌నర్సింగాపూర్, దమ్మక్కపేట, కొత్తపల్లి తదితర ప్రాంతాలలో మహిళలు చిన్న బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

● శంకరపట్నం: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

● సైదాపూర్: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బతుకమ్మ మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడులను ఘనంగా నిర్వహించారు.

● వీణవంక: మండంలోని గ్రామాల్లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఆలయాలు, గ్రామాల వీధుల వద్దకు తీసుకు వచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

● జమ్మికుంట: మున్సిపల్, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో అధికారులు బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.

● ఇల్లందకుంట: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

● గంగాధర: మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మను తయారు చేసి ఆడారు.

● రామడుగు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. మండలంలోని రుద్రారం గ్రామంలోని గీతాంజలి మోడల్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

● తిమ్మాపూర్: మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ మహిళలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





వీణవంక మండలం నర్సింగాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, కరీంనగర్ ఐవీవై పాఠశాలలో బతుకమ్మతో చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ జయశ్రీ

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, అక్టోబరు 2: నగరంలో విద్యుత్ మరమ్మత్తులో భాగంగా గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, ఏడిఈ, సాయినేని నరేందర్ తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు బ్యాంక్‌కాలనీలో భాగం,మెహిఫిల్ బార్ వెనుక వైపు,ఆల్ఫోర్ ప్రధాన క్యాంపస్ ప్రాంతం,వావిలాలపల్లిలో కొంతభాగం.వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బతుమ్మ పండుగ శుభాకాంక్షలు

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 2: బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్‌గా శంకర్

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 2: ఇటీవల హైదరాబాద్‌లో 28, 29 తేదీల్లో జరిగిన భజరంగ్‌దళ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా కన్నం శంకర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గోమాత, ఆలయాల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

నేడు నరసయ్య పంతులు జయంతి

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 2: జిల్లా పద్మశాలి వెల్ఫేర్ ట్రస్టు, శరత్ సాహితీ కళా స్రవంతి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 5గంటలకు జగిత్యాల రోడ్‌లోని పద్మశాలి హాస్టల్‌లో చేనేతోద్యమ పితామహుడు గుంటక నరసయ్య పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాధ్యులు స్వర్గం మల్లేశం, సబ్బని లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పద్మశాలి కులబాంధవులు హాజరు కావాలని కోరారు.

పారమిత విద్యార్థినికి కేంద్ర మంత్రి అభినందన

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 2: అమెరికాలో ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే టెడ్ నెక్స్ ప్రపంచ మహాసభకు అతిథిగా హాజరు కావాలంటూ ఆహ్వానం అందుకున్న పారమిత టెడ్ క్లబ్ విద్యార్థి కె.వర్షిణిని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పారమిత అధినేత ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కొండచిలువను రక్షించిన అటవీ అధికారులు

కరీంనగర్ రూరల్, అక్టోబరు2: కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని మల్లయ్య చెరువులో చేపల వలకు కొండచిలువ చిక్కుకోగా కరీంనగర్ రేంజ్ అటవీ సిబ్బంది ఎస్ బాపిరాజు, డీఆర్‌వో కె నర్సింగరావు, డీఆర్‌వో, బిఆర్‌వో, పాములు పట్టేవ్యక్తి కొండచిలువను రక్షించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో షౌకత్‌హుస్సేన్, జిల్లా అటవీశాఖ అధికారిని సిహెచ్ బాలమణి పాల్గొన్నారు.

ఓటరు రిజిస్ట్రేషన్‌పై ర్యాలీ

సుభాష్‌నగర్, అక్టోబరు 2: తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఓటరు రిజిస్ట్రేషన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5లక్షల ఓటరు నమోదును లక్ష్యంగా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదానం

సుభాష్‌నగర్, అక్టోబరు 2: లయన్స్‌క్లబ్ ఆఫ్ బొమ్మకల్ జోన్ చైర్మన్ చింతల కిషన్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అల్పాహారం అందచేశారు. కార్ఖానగడ్డలోని ప్రభుత్వ వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. బొమ్మకల్‌లోని ఇటుకబట్టీల వద్ద కార్మికులకు అన్నాదానం చేశారు. నగరంలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల కిషన్, చింతల లావణ్య, చింతల శివాని, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, కోల అన్నారెడ్డి, క్లబ్ కార్యదర్శి బట్టు రాజేందర్, మానినేని చక్రధర్, బొమ్మకల్ సేవా కార్యదర్శి తోట రాజేందర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత'

గంగాధర, అక్టోబరు 2: కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం ఆయ న గంగాధర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. పేద ప్రజల ఇళ్లను కూల్చివేస్తున్న రేవంత్ ప్రభుత్వం చివరికి ప్రజల చేతిలోనే కూలిపోతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్‌రావు, మాజీ సర్పంచ్‌లు మేమరాజు, దామోదర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

జమ్మికుంట రూరల్, అక్టోబరు 2: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పారిశుధ్య కార్మికులను బుధవారం సన్మానించారు. కార్య క్రమంలో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కమిషనర్ ఎండి ఆయాజ్, మేనేజర్ జి రాజిరెడ్డి పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి పరామర్శ

హుజూరాబాద్, అక్టోబరు 2: పట్టణానికి చెందిన రిషిత అనే బాలిక నాలుగు రోజుల క్రితం డెంగ్యూతో మృతి చెందింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ రిషిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

జమ్మికుంట, అక్టోబరు 2: జమ్మికుంట పట్టణంలోని ఆటో డ్రైవర్లు, యాజమానులకు పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షిప్తంగా..

● హుజూరాబాద్: పట్టణంలో బుధవారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు.

- మండలంలో రంగాపూర్ గ్రామానికి చెందిన ఎం శ్రీనివాస్ తన కుమార్తె జన్మదినం సందర్భంగా బుధవారం ఏరియా ఆస్పత్రికి 10 వేల రూపాయల విలువ చేసే వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశారు.

- పట్టణంలోని 28వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బుర్ర కుమార్‌గౌడ్ బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్‌కుమార్‌గౌడ్‌కు నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

● రామడుగు: మండలంలోని వెదిర గ్రామానికి చెందిన షీప్ అండ్ గోట్ చైర్మన్ శనిగరపు అంజన్‌కుమార్ ఎస్‌జీఎఫ్ -17 బాల బాలికలకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు.

- నారాయణపేట జిల్లాలోని కోస్గిలో 5న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలని టీజీఎంఎస్ పాఠశాల విద్యార్థులు ఈశ్వర్, మామిడి సంజీవ్, మామిడి సిద్ధార్థ, బోయిని చైతన్య ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు.

● తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దావు సంపత్‌రెడ్డి ఆటో యూనియన్‌కు 30 కుర్చీలను అందజేశారు.

● హుజూరాబాద్ రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన డీఎస్సీ టాపర్ శనిగరపు మేఘనను ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కరిస్టులు సన్మానించారు.